ప్రజాశక్తి
శనివారం 8 జులై 2023 5 అనంతపురం





కలెక్టరేట్ వద్ద ధర్నాలో ప్రసంగిస్తున్న కాలవ శ్రీనివాసులు

బీమాపై పెదవివిరుపు

◆ కొందరికే వచ్చిందని విపక్షాల విమర్శ ◆ అర్హతలేకున్నా నేతలకు ఇచ్చారన్న ఆరోపణలు





ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం పంటలబీమాపై రైతులు పెదవి విరుస్తున్నారు. విపక్షాలు సైతం పంటలబీమాలో రైతులకు అన్యాయం జరిగిందని విమర్శలు చేస్తున్నాయి. పంటనష్టం ఎక్కువగా జరిగితే తక్కువ సహాయం అందుతోందన్న అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రధాన పంట అయిన వేరుశనగ పంటకే నామమాత్రంగా బీమా వచ్చింది. అనంతపురం, సత్యసాయి జిల్లా కలిపి మొత్తం 63 మండలాలుంటే 32 మండలాలకు ఒక్క రూపాయి కూడా పరిహారం వేరుశనగ పంటకు రాలేదు. సత్యసాయి జిల్లాలో 18 మండలాలు, అనంతపురం జిల్లాలో 14 మండలాలకు వేరుశనగకు పరిహారం అందలేదు. ఈ ప్రాంతంలోనూ పంటనష్టం జరిగిందని రైతు సంఘాల నాయకులు చెబుతున్నారు. ఇక ఉద్యానవన పంటల్లో అరటి పంట ఎక్కువగా నష్టం జరిగింది. ఈ పంటకూ తగినంత పరిహారం రాలేదన్న విమర్శలున్నాయి. అనంతపురం జిల్లాలో మొత్తం 2.68 లక్షల మంది రైతులున్నారు. దీంతో పరిహారం అందుకుంటున్న రైతులు 1.30 లక్షల మాత్రమే ఉన్నారు. అంటే 50 శాతం మంది రైతులకు పరిహారం అందటం లేదు. జిల్లాకు రూ.212.94 కోట్లు బీమా మంజూరైంది.

25.67 ఎకరాలకు దెబ్బతింటే రూ.3148 పరిహారం

జిల్లాలో డీ.హీరేహళ్ మండలంలో హులికల్లు గ్రామంలో అధికారిక లెక్కల ప్రకారమే 25.67 ఎకరాల్లో టమోట పంట దెబ్బతింది. పరిహారం ఈ గ్రామానికి వచ్చింది కేవలం రూ.3248 మాత్రమే. అధికారిక లెక్కల ప్రకారమే ఎకరం టమోట పంటనష్టం జరిగితే రూ. 80 వేలు పరిహారం రావాల్సి ఉంది. దీని ప్రకారమైతే రూ.20 లక్షలు రావాల్సి ఉంది. కాని పంటలబీమా వచ్చింది రూ.3148 మాత్రమే కావడం గమనార్హం. ఇందులో ఒక రుద్రప్ప అనే రైతుకు వచ్చి బీమా రూ.290 మాత్రమే వచ్చింది.

తాడిపత్రి ఎమ్మెల్యే ఇంట్లో ఒకటిన్నర సంవత్సరం మొక్కలకే బీమా

తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి సంబంధించి ఒకటిన్నర సంవత్సరం చీని చెట్లకు రూ.13.89 లక్షలు బీమా వచ్చిందని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. వాటి వివరాలను మీడియా సమావేశం ఏర్పాటు చేసి మారి తెలిపారు. ఒకవైపు నిజమైన రైతులకు పరిహారం అందలేదని ఆయన తెలిపారు.

నేడు ముఖ్యమంత్రి పర్యటన సాగనుంది ఇలా..

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఉదయం ఎనిమిది గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరుతారు. ప్రత్యేక విమానంలో ఉదయం 9.15 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి హెలిక్యాప్టర్‌లో బయలుదేరి 9.50 గంటలకు కళ్యాణదుర్గం చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి సభ జరిగే మోడల్ స్కూల్ వద్దకు 10 గంటలకు చేరుకుంటారు. పోటో గ్యాలరీ పరిశీలన, అగ్రిల్యాబ్ ప్రారంభిస్తారు. 10.30 గంటలకు ఉచిత పంటలబీమా పంపిణీ సభ ప్రారంభం అవుతుంది. మధ్యాహ్నం 12.05 గంటలకు అక్కడి నుంచి తిరుగు పయనమవుతారు. కొంతసేపు జిల్లా నేతలతో సమావేశమైన తరువాత 12.55 గంటలకు అక్కడి నుంచి వెళ్లిపోతారు.

పకడ్బందీగా ఏర్పాట్లు

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కళ్యాణదుర్గంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. సభకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితోపాటు, జిల్లా మంత్రి ఉషచరణ్ శ్రీ, జిల్లా కలెక్టర్ గౌతమిలు పరిశీలించారు. పోలీసు భద్రతను కట్టుదిట్టం చేశారు. డిఐజి అప్పిరెడ్డి, ఎస్పీ శ్రీనివాసరావు భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.

నేడు ముఖ్యమంత్రి రాక

రాష్ట్ర వ్యాప్త రైతు దినోత్సవ కార్యక్రమం శనివారం నాడు కళ్యాణదుర్గం నియోజకవర్గం కేంద్రంలో జరుగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్త పంటలబీమాను పంపిణీని బటన్ నొక్కి ప్రారంభిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 10.2 లక్షల మందికి రూ.1117 కోట్లు బీమా మంజూరైంది. అనంతపురం జిల్లాలో రూ.212.94 కోట్లు మంజూరైంది. బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నేడు ప్రారంభిస్తారు. శనివారం ఉదయం 9.50 గంటలకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి కళ్యాణదుర్గం పట్టణంకు చేరుకుంటారు. అక్కడ మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన సభలో పాల్గొంటారు.

సభను విజయవంతం చేయండి : మంత్రి

రైతు దినోత్సవం సందర్భంగా శనివారం నాడు కళ్యాణదుర్గంలో నిర్వహిస్తున్న బహిరంగ సభ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని మంత్రి ఉషశ్రీచరణ్ కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హాజరై రైతుల ఖాతాల్లో ఇన్‌పుట్ సబ్సిడీ జమ చేస్తారన్నారు. కాగ కళ్యాణదుర్గం పట్టణం కంబదూరు రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ ఏర్పాట్లను ఎమ్మెల్సీ శివరామరెడ్డి, ఎంపీ తలారి రంగయ్య, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య గారు, కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసిపి పరిశీలకుడు ఎంఆర్‌సి.రెడ్డితో కలిసి పరిశీలించారు. అక్కడి ఏర్పాట్లపై అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా సభను విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



ముఖ్యమంత్రి బహిరంగ సభకు సంబంధించి కళ్యానదుర్గంలో జరుగుతున్న ఏర్పాట్లు

రైతు దగా దినోత్సవం

◆ వైసిపిపాలనలో వ్యవసాయ రంగం నాశనం
◆ పంట నష్టపోయిన రైతులందరికీ బీమా ఇవ్వాలి
◆ కలెక్టరేట్ వద్ద ధర్నాలో టిడిపి నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

గడిచిన నాలుగేళ్లలో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నాశనం చేసిందని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్నది రైతు దినోత్సవం కాదని అది రైతు దగా విద్రోహ దినోత్సవం అని టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో పంట నష్టపోయిన రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్, వ్యవసాయ పరికరాలు సబ్సిడీతో ఇవ్వాలని డిమాండ్ చేస్తూ టిడిపి ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, అనంతపురం జిల్లా అధ్యక్షులు కాలువ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో పీఏసీ ఛైర్మన్, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, టిడిపి అనంతపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జి వైకుంఠం ప్రభాకర్ చౌదరి, కళ్యాణదుర్గం నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఉమా మహేశ్వరనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, శింగనమల ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, రాష్ట్ర నాయకులు వెంకటశివుడు యాదవ్, దేవళ్లమురళి, ఆదినారాయణ, శివబాల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ రైతు సంక్షేమ ప్రభుత్వం చెప్పుకుంటూ రాష్ట్రంలోని రైతులను వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం దగా చేసిందని మండిపడ్డారు. రైతులు రూ.1500 కోట్లు పైబడి నష్టపోతే కనీసం 30 శాతం ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్ల రాయితీలు పూర్తిగా ఎత్తివేశారన్నారు. జిల్లా రైతులను దగా చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి జిల్లాలో పర్యటించే హక్కు లేదన్నారు. పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ బటన్ నొక్కే పథకాలు తప్పా సాగునీరు అందించే బటన్ నొక్కలేని దుస్థితిలో జగన్ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. ఇన్సూరెన్స్ చెల్లింపుల్లో రైతులకు రూ.500, రూ.800, రూ.1200 ఇవ్వడం అంటే వారిని దగా చేయడం కాదాని ప్రశ్నించారు. తండ్రి జయంతి పేరుతో రైతు దినోత్సవం అంటూ ఓట్లు కొల్లగొట్టే కార్యక్రమం తప్పా రైతులను ఆదుకునే కార్యక్రమం కాదన్నారు. ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ జిల్లాలో రైతు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఉమా మహేశ్వరనాయుడు మాట్లాడుతూ అన్నదాతలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా మంచేసిందన్నారు. 114 చెరువులకు నీరు అందిస్తామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ ప్రగల్బాలు పలికాడన్నారు. ఒక్క చెరువకు కూడా నీరు ఇవ్వని ముఖ్యమంత్రి ఏముఖం పెట్టుకుని జిల్లాకు వస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు పూర్తి స్థాయి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్ఓ గాయత్రిదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిడిపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నాయకులు కేశవరెడ్డి, రాంమోహన్ నాయుడు, నారాయణస్వామియాదవ్, ధనుంజయ, పురుషోత్తం, శ్రీనివాసరెడ్డి, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ గౌస్‌మొద్దీన్, మాజీ మేయర్ స్వరూప, గాండ్ల విశాలాక్షి, నాగరాజు, సరిపూటి రమణ, డిష్.నాగరాజు, మారుతి కుమార్‌గౌడ్, జెఎల్.మురళి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

కలెక్టర్ హామీతో శ్రీసత్యసాయి కార్మికుల సమ్మె వాయిదా

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ధీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని శ్రీసత్యసాయి తాగునీటి సరఫరా పథకం కార్మికులు చేపట్టిన సమ్మె తాత్కాలికంగా వాయిదా వేశారు. మూడు రోజులుగా పంపు మోటార్లు నిలిపివేసి నిరసన తెలుపుతున్న కార్మికులతోపాటు యూనియన్ నాయకులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ ఎమ్.గౌతమి శుక్రవారం చర్చలు నిర్వహించారు. చర్చలపై యూనియన్ నేతలు సానుకూలత తెలిపారు. కార్మికులకు బకాయి 3 నెలల జీతాలు, 5 నెలల పియఫ్ 11 నెలల ఇఎస్ఐ, గ్రాట్యుటీ, బోనస్ 23 సంవత్సరాలుగా అమలు అవుతున్న కార్మిక సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, యూనియన్ గౌరవాధ్యక్షులు జి.ఓబులు కలెక్టర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సత్యసాయి తాగునీటి సరఫరా పథకానికి రూ.33 కోట్ల నిధులు ప్రభుత్వం నుంచి రెండు రోజుల్లో వస్తాయని హామి ఇచ్చారు. కార్మికులకు బకాయిలు చెల్లిస్తామని హామి ఇచ్చారు. పథకం అమలై 25 సంవత్సరాలు అయినందున డేమాలిష్ స్టేజ్ ఉన్నందున దీనిపై నిపుణుల కమిటీ వేసి వారి రిపోర్ట్ వచ్చిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీనికి కార్మికుల యూనియన్ నేతలు, కార్మికులు ఆమోదించారు. దీంతో కార్మికులు సమ్మె విరమించి విధుల్లోకి వెళ్లారు. సమస్యలపై సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నందుకు యూనియన్ నేతలు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూయస్ అధికారులు బాషా, రామారావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్, శ్రీసత్యసాయి తాగునీటి పథకం కార్మికుల యూనియన్ అద్యక్షులు తిప్పేస్వామి, ప్రభువు, రవీంద్రాచారి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులంటే సిఎంకు భయమెందుకు..?

ముందస్తు అరెస్టులు అన్యాయం - సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్రకుమార్

ప్రజాశక్తి-అనంత పురం కార్పొరేషన్

మున్సిపల్ కార్మికుల పట్ల ముఖ్యమంత్రి జగన్, రాష్ట్ర ప్రభుత్వానికి భయమెందుకని సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్రకుమార్, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం, జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కళ్యాణదుర్గం పర్యటనకు వస్తున్న సందర్భంగా సిఎం జగన్‌ను కలవాలని ప్రయత్నించేందుకు వెళ్లేందుకు కార్మికులు, యూనియన్ నాయకులు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఎందుకు అరెస్టులు చేస్తున్నారని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కరోనా సమయంలో, వరదల విపత్తుల్లో పని చేసిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఇదివరకే గుత్తి పురపాలక సంఘంలో ఉన్న మున్సిపల్ యూనియన్ నాయకులు రామాంజనేయులు సూర్యనారాయణ మహేష్‌ను అరెస్టు చేశారన్నారు. అరెస్టు అయిన వారిని వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో అన్ని పట్టణాల ప్రజాప్రతినిధులు కలిసి ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

గుత్తి : మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులను శుక్రవారం సాయంత్రం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. శనివారం సిఎం జగన్ కళ్యాణదుర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో అడ్డుకుంటారనే నెపంతో స్థానిక నాయకులు కె.సూర్యనారాయణ, ఎన్.రామాంజనేయులు కె.మహేష్‌ను పోలీసులు అరెస్టు చేసి నోటీసులు అందజేశారు. తమను అరెస్టు చేయడం అన్యాయమని నాయకులు తెలిపారు.





గుత్తి, ఉరవకొండలో మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు, ఎస్ఎఫ్ఐ నాయకులకు అరెస్టు నోటీసులు జారీ చేస్తున్న పోలీసులు

ఉరవకొండ : సిఎం జగన్ పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఎస్ఎఫ్ఐ ఉరవకొండ విద్యార్థి సంఘం నాయకులు సింహాద్రి, సురేష్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యకం అని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిద్ధార్థ శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఎలాంటి కార్యక్రమాలకూ పిలుపు ఇవ్వకపోయినా విద్యార్థి సంఘం నాయకులకు పోలీసులు నోటీసులు ఇచ్చి నిర్బంధించడం సమంజసం కాదన్నారు. అదేవిధంగా విడపనకల్ మండలం పోలీసులు సిపిఐ ఉరవకొండ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చిన్న రాయుడును స్టేషన్‌కు పిలిపించి నోటీసులు ఇస్తూ అరెస్టు చేయడం బాధాకరమన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా పాలకులు పోలీసులను అడ్డుపెట్టుకుని పాలన సాగిస్తున్నారని వాపోయారు.

విప్ రామచంద్రారెడ్డికి అస్వస్థత

రాయదుర్గం : విప్ కాపు రామచంద్రారెడ్డి శుక్రవారం అస్వస్థతకు గురయ్యారు. ఉదయం నుంచి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పలు ప్రాంతాల్లో నిర్విరామంగా తిరిగారు. ఈ సందర్భంగా భూమిపూజలు, శంకుస్థాపనలు, ప్రార్థనలు, సభలు, సమావేశాలకు హాజరయ్యారు. అంతకుముందు విప్ కాపు రామచంద్రారెడ్డి బన్ని మహంకాళి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా కళు తిరగడంతో కూర్చుండి పోయారు. వెంటనే కుటుంబ సభ్యులు, డాక్టర్ సలహా మేరకు వెంటనే బళ్లారి ఆసుపత్రికి వెళ్లారు. పలు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అనంతరం మందులు వాడుతూ విశ్రాంతి తీసుకోవాల్సిందిగా డాక్టర్లు సలహా ఇచ్చారని తెలిసింది. అయితే శనివారం కళ్యాణదుర్గంలో జరగనున్న ముఖ్యమంత్రి కార్యక్రమంలో పాల్గొంటారని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాపు ఒక ప్రకటనలో తెలిపారు.

11న స్కూటర్ యాత్ర

శింగనమల : ఈనెల 11వ తేదీన నిర్వహించే స్కూటర్ యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి భాస్కర శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా ఈనెల 13న అనంతపురంలో నిర్వహించనున్న బహిరంగ సభను పురస్కరించుకుని స్కూటర్ యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. కావున 11న మండల కేంద్రంలో నిర్వహించనున్న యాత్రలో మండలంలోని సిపిఎం నాయకులు, కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు పాల్గొనాలని కోరారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో అపశృతి

వేదిక సమీపంలో కుప్పకూలిన హోర్డింగ్

ప్రజాశక్తి-అనంతపురం

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి శనివారం జిల్లా పర్యటన సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లలో అపశృతి చోటు చేసుకుంది. వేదిక సమీపంలో ఏర్పాటు చేస్తున్న హోర్డింగ్ కుప్పకూలింది. ఈ ఘటనలో హోర్డింగ్ ఏర్పాటు చేస్తున్న కార్మికుడికి స్వల్ప గాయాలయ్యాయి. అక్కడ ఉంచిన ఓ కారు ధ్వంసమైంది. శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. కళ్యాణదుర్గం పట్టణంలో జరుగుతున్న రైతు దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి శనివారం విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లలో ఈ అపశ్రుతి చోటు చేసుకుంది. అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. కొద్ది నిమిషాల ముందు వరకు ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా ఉన్నతాధికారులంతా అక్కడే ఉన్నట్టు సమాచారం. వారంతా అక్కడి నుంచి వెళ్లిపోయాక ఈ ఘటన చోటు చేసుకోవడంతో పెద్ద ప్రమాదమే తప్పినట్టయింది. గాయపడిన కార్మికుడిని కళ్యాణదుర్గంలోని ఓ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.



బహిరంగ సభా స్థలం వద్ద కుప్పకూలి పడిపోయిన హోర్డింగ్

జీవిత సత్యాన్ని తెలియజేసేదే సాహిత్యం

'నిలకురింజి సముద్రం' ఆవిష్కరణ సభలో వక్తలు

ప్రజాశక్తి-అనంతపురం

కళ్లముందున్న జీవన సత్యాన్ని తెలియజేసేదే సాహిత్యమని విరసం నాయకులు తెలిపారు. అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో సాహితీ స్రవంతి, ఆర్ట్స్ కళాశాల తెలుగు విభాగం సంయుక్తంగా కవి, విమర్శకుడు రాజారాం అధ్యక్షతన హిందూపురం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి రచించిన 'నిలకురింజి సముద్రం' కవితా సంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వక్తలు మాట్లాడుతూ తీవ్రమైన పని ఒత్తిడి, తీవ్రమైన సంక్షోభంలో నుంచే కవిత్వం పుడుతుందన్నారు. సమాజ ప్రగతి రథచోదకులు కవులను విద్యార్థుల మధ్య ఉంటూ సమాజాన్ని దర్శించి ప్రేమతత్వాన్ని అందించిన ప్రగతిని అభినందించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.సీ.ఆర్.దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ నేటి ఉరుకులు, పరుగుల ఒత్తిడిమయమైన ఉద్యోగ జీవితంలో వృత్తిని, ప్రవృత్తిని ప్రగతి చాలా చక్కగా సమన్వయించుకుని రచనలు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగారమోహన్ కవిత్వాన్ని బాగా అధ్యయనం చేస్తేనే నాణ్యమైన కవిత్వం వస్తుందన్నారు. రచయితలు ఎప్పుడూ సమాజంలో ప్రతిపక్ష పాత్ర పోషించాల్సి ఉందని వివరించారు. ఆత్మీయ అతిథి కవి రాధేయ అమ్మను తలుచుకుంటే వెచ్చని బొగ్గులపొయ్యిలా హదయాన్ని తాకుతుందని చక్కని భావ ప్రతీకలు సుతారంగా రాసిన ప్రగతిని అభినందించారు. నీలకురింజి సముద్రం కవయిత్రి ప్రగతి తన స్పందన తెలియజేస్తూ పుస్తక ప్రచురణకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రోత్సహించిన ఆత్మీయులందరికీ ధన్యవాదాలు తెలిపారు. చివరగా అంకె శ్రీనివాస్ వందన సమర్పణతో సభ ముగిసింది. ఈ కార్యక్రమంలో పుస్తక ప్రచురణ కర్త, హైదరాబాదు ఛాయా రీసోర్స్ సెంటర్ బాధ్యులు అరుణాంక్ లత, డాక్టర్ హేమమాలి, కవయిత్రి శశికళ, సమీక్షకురాలు పేరిందేవి, సాహితీ స్రవంతి నాయకులు ప్రజ్ఞాసురేష్, హరి, అధ్యాపకులు లక్ష్మీనారాయణ, మాధవీలత, యోగేశ్వర్‌నాయుడు, అంకే మదన్మోహన్, రంగనాథ్, శివచంద్ర, ఉషారాణి, శైలజారాణి, అరుణశ్రీ, పల్లవి, పూల్ సింగ్, కిరణ్, రాజశేఖర్‌రెడ్డి, సాహితీవేత్తలు సడ్లపల్లి చిదంబరెడ్డి, తరిమెల అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ శాంతి నారాయణ, బి.నారాయణ, అశ్వర్థరెడ్డి, విద్వాన్ దస్తగిరి, ఉప్పరపాటి వెంకటేశులు, రియాజుద్దీన్, నిర్మలా రాణి, రాఘవేంద్ర, మాడుగుల సులోచన, శోభామణి, బిజిలీ, నర్సిరెడ్డి, మానవ హక్కుల వేదిక నాయకులు చంద్రశేఖర్ బాషా, రెడ్స్ భానుజా, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, విశ్రాంత ప్రిన్సిపాళ్ల మురళీధర్‌రావు, పురుషోత్తమరెడ్డి, శశికళ, బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగిణి రమాదేవి, తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.



'నీలకురింజి సముద్రం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

నేడు జెసి ప్రభాకర్‌రెడ్డి పర్యటన

పుట్లూరు : మాజీ ఎమ్మెల్యే తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ శనివారం పుట్లూరు మండలంలో పర్యటించనున్నట్లు టిడిపి మండల యూత్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అభివృద్ధికి పెద్దపీట : విప్ కాపు

ప్రజాశక్తి-రాయదుర్గం


సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 31, 32 వార్డుల్లో ఉన్న బన్నీ మహంకాళి ఆలయం, శాంతినగర్ ఏరియా, 24వ వార్డు ఫైర్‌స్టేషన్ ఏరియా, 12వ వార్డు చర్చి ఏరియాల్లో సుమారు రూ.46.85 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి కాపు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిడిపి హయాంలో దోపిడీ, అవినీతి, లంచాలకు పెద్దపీట వేస్తే.. తాము అధికారంలోకి వచ్చాక అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. అప్పట్లో కాలవ శ్రీనివాసులు మంత్రిగా ఉన్నా ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేకుండాపోయిందన్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రస్తుతం ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమమే ప్రధానంగా వైసిపి పాలన అందిస్తూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈనేపథ్యంలో రాష్ట్రానికిగానీ, ప్రజలకుగానీ టిడిపి అవసరమే లేదన్నారు. కేవలం ఆ పార్టీ కార్యకర్తలు, నాయకుల కోసమే టిడిపి అవసరమన్నారు. ప్రజల దీవెనలతో సుదీర్ఘ కాలం పాటు జగన్ సీఎంగా ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళు శిల్ప, వైసిపి రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, వైస్ ఛైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, మార్కెట్ యార్డు వైస్‌ఛైర్మన్ శ్రీనివాసులు, కౌన్సిలర్లు దేవరాజు, షబ్బీర్, అజయ్, గోవిందరాజులు, మంజునాథ, పద్మజ, శ్రీనివాసరెడ్డి, ఫకృద్దీన్, కోఆప్షన్ సభ్యుడు నజీర్, కాంట్రాక్టర్లు కాంతారెడ్డి, సత్యనారాయణరెడ్డి, వార్డు ఇన్‌ఛార్జిలు శివకుమార్, కృష్ణమూర్తి, శ్రీరామిరెడ్డి, దివాకర్, బషీర్‌అహ్మద్, నిజాముద్దీన్, శివప్ప, తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియులో హెల్ప్‌లైన్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం



హెల్ప్‌లైన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న విసి రంగజనార్ధన, సిబ్బంది

అనంతపురం జెఎన్‌టియు పరీక్షల విభాగం అదనపు బ్లాక్‌తోపాటు విద్యార్థుల హెల్ప్ లైన్ సెంటర్, పరీక్షల విభాగం బోర్డ్ రూమును జెఎన్‌టియు ఉపకులపతి రంగజనార్ధన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ అదనపు బ్లాక్ వల్ల పరీక్షల విభాగానికి సంబంధించిన వివిధ మెటీరియల్‌ను నిల్వ చేయవచ్చన్నారు. విద్యార్థులు హెల్ప్‌లైన సెంటర్‌లో సర్టిఫికెట్ల కోసం వచ్చే విద్యార్థులకు వివిధ మౌలిక సదుపాయాలను కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రకమంలో రిజిస్ట్రార్ సి.శశిధర్, పరీక్షల విభాగంలో డైరెక్టర్ ఇ.కేశవరెడ్డి, వర్సిటీ పరీక్షల విభాగం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ బి.చంద్రామోహన్‌రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎస్.రంగానాయక్, అడిషనల్ కంట్రోలర్స్ విజయలక్ష్మి, జె.శ్రీనివాసులు, యూనివర్సిటీ డైరెక్టర్లు సురేష్‌బాబు, దుర్గాప్రసాద్, ఈశ్వరరెడ్డి, కిరణ్మయి, జోజిరెడ్డి, యూనివర్సిటీ ఇంజనీర్లు అస్లాం బాషా, రవికుమార్, వర్సిటీ పీఆర్‌ఓ రామశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-గుత్తి


మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందజేస్తున్నామని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని అనగానిదొడ్డి, పెద్దొడ్డి గ్రామాల్లో ఎంపిటిసి చిన్న వీరన్నగౌడ్, సర్పంచి బి.లక్ష్మీదేవి ఆధ్వర్యంలో గడప -గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యేతోపాటు గుంతకల్లు మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ నైరుతీరెడ్డితో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుసంధానంగా జగనన్న సురక్ష కార్యక్రమం నెలరోజులపాటు కొనసాగుతుందన్నారు. సమస్యలు ఉంటే వాలంటరీ ద్వారా జగనన్న సురక్ష కార్యక్రమంలో నమోదు చేసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో మంచి మనసుతో జగనన్నను ఆశీర్వదించాలన్నారు. అనంతరం గ్రామానికి చెందిన జిట్ట ఓబులమ్మ అనే వృద్ధురాలికి రూ.10వేలు ఎమ్మెల్యే ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జి.విశాలాక్షి, మార్కెట్ యార్డ్ ఛైర్‌పర్సన్ సునీలాయాదవ్, వైసిపి సీనియర్ నాయకులు బి.శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, బేడల వెంకటరాముడు, మల్లయ్యయాదవ్, గురుప్రసాద్, సుభాష్‌రెడ్డి, బి.రమేష్‌రెడ్డి, ఉపేంద్రరెడ్డి, ఎ.సూర్యనారాయణరెడ్డి, బలరామిరెడ్డి, ప్రవీణ్‌కుమార్, రాముయాదవ్, టి.సురేష్‌బాబు, ఎన్.రాజశేఖర్, కౌన్సిలర్లు శివ, వరద, తదితరులు పాల్గొన్నారు.

డెంగీ రహిత సమాజ స్థాపనకు కృషి

రాకెట్ల వైద్యాధికారి పావని

ప్రజాశక్తి-ఉరవకొండ


ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

డెంగీ రహిత సమాజ స్థాపనకు కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాకెట్ల ప్రభుత్వ వైద్యాధికారి పావని అన్నారు. శుక్రవారం డెంగీ వ్యతిరేక మసోత్సవాల్లో భాగంగా అమిద్యాలలో కీటకజనిత వ్యాధులపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెంగీ జ్వరం పగటి వేళ కుట్టే టైగర్ దోమ వల్ల వస్తుందన్నారు. కావున దోమలు మన ఇంటితోపాటు పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిలో గుడ్లు పెట్టి ఆ గుడ్లు లార్వా, ప్యూపాగా రూపాంతరం చెంది పెద్ద దోమగా మారుతాయన్నారు. అనవసరంగా నీటి నిల్వలు చేయడం మంచిది కాదన్నారు. అలాగే దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, సూపర్‌వైజర్ శేఖర్, ఎంఎల్‌హెచ్‌పి భవానీ, ఎఎన్ఎం చాముండేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ ముకుందర్, సిఒ భగవాన్‌దాస్, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీలు కార్మిక చట్టాలను అమలు చేయాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్



కార్మిక శాఖ అధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న సిఐటియు నాయకులు, మెడికల్ రెప్‌లు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కార్మిక చట్టాలు అమలు చేయని ఫార్మా కంపెనీల యాజమాన్యాన్ని శిక్షించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం సమస్యల పరిష్కారం కోరుతూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ సేల్స్ రెప్రజెంటేటివ్స్ యూనియన్, సిఐటియు సంయుక్త ఆధ్వర్యంలో కార్మిక శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్, మెడికల్ సేల్స్ రెప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి.మనోహర్ మాట్లాడుతూ కార్మిక శాఖలో పెండింగ్‌లో ఉన్న కేసులన్ని పరిష్కరించాలని కోరారు. మెడికల్ సేల్స్ రెప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి.విశ్వనాథ్ మాట్లాడుతూ మహిళా కార్మికులకు 6 నెలల ప్రసూ తి సెలవులు ఇవ్వాలన్నారు. సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతన బోర్డ్ ఏర్పాటు చేయాలన్నారు. మెడికల్ సేల్స్ రెప్రజెంటేటివ్స్ యూనియన్ జిల్లా శాఖ కార్యదర్శి మంజునాథ్ మాట్లాడుతూ నిగోసిబుల్ ఆక్ట్ ప్రకారం మేడేని హాలిడేగా ప్రకటించాలని కోరారు. అనంతరం కార్మిక శాఖ అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సేల్స్ రెప్రజెంటేటీవ్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జె.సురేంద్ర, ఉపాధ్యక్షులు ప్రసన్నకుమార్, రామసుబ్బారెడ్డి, సహాయ కార్యదర్శి ఇషాక్, రామాంజినేయులు, కోశాధికారి జి.అమర్‌నాథ్, జనరల్ కౌన్సిల్ మెంబర్ పి.చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు సురేంద్రగుప్త తదితరులు పాల్గొన్నారు.


విద్యుత్ అధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న రైతులు

విద్యుత్ కార్యాలయం ఎదుట రైతుల ఆందోళన

ప్రజాశక్తి-ఉరవకొండ

విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాన్ని నిరసిస్తూ మండల పరిధిలోని బుదగవి, వెలగొండ గ్రామాలకు చెందిన రైతులు శుక్రవారం స్థానిక విద్యుత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఇందులో భాగంగా సిబ్బందిని బయటకు పంపి కార్యాలయానికి తాళాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయన్నారు. వారంరోజులుగా విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయిందన్నారు. ఫలితంగా బావులు, బోర్ల కింద సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్లుగా బూదగవి, వెలిగొండ గ్రామాలకు లైన్‌మెన్ లేకపోవడంతో విద్యుత్ సమస్య తీవ్రంగా ఏర్పడుతోందన్నారు. కార్యాలయానికి ఫోన్ చేస్తే సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వాపోయారు. రైతులకు సరైన సమాధానాలు చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎఇని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికాకరులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

మొక్కలను నాటి పరిరక్షించాలి

ప్రజాశక్తి-అనంతపురం


మొక్క నాటి నీరు పోస్తున్న డాక్టర్ సతీష్, నారాయణ కళాశాల సిబ్బంది

మొక్కలను నాటి పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డెంటల్ ఆసుపత్రి డాక్టర్ సతీష్ సూచించారు. శుక్రవారం నగరంలోని కళ్యాణదర్గం రోడ్డులో ఉన్న నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో డాక్టర్స్‌డేతోపాటు వన మహోత్సవం' కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకం ద్వారానే పర్యావరణ పరిరక్షణ సాధ్యమన్నారు. కావున ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడంతోపాటు సంరక్షించాలని పిలుపునిచ్చారు. అలాగే పిల్లలకు దంత పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. అనంతరం దంతాల ఉపయోగం, సంరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల ఎజిఎం రమేష్‌బాబు, ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ రాధా, ఎఒ రమేష్‌కుమార్, నరేష్‌రెడ్డి, పిఇటి నరసింహులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా సామగ్రి అందజేత

ప్రజాశక్తి-గుత్తి


విద్యార్థులతో దాత పి.మనోహర్

మండలంలోని బేతాపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం విద్యా సామగ్రి పంపిణీ చేశారు. బడిబాట బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా 1 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు గ్రామానికి చెందిన దాత పి.మనోహర్ తన తండ్రి పి.శ్రీనివాసులు జ్ఞాపకార్థం నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని మహాలక్ష్మి, ఉపాధ్యాయులు సాధన, శివప్రసాద్, సులోచన, రవీంద్ర, నరేంద్రగౌడ్, నిరుపమ, రామకృష్ణయ్య, చంద్రకళ, మాదన్న, రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి-అనంతపురం



వృద్ధులకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రగతి పథం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ గరుగు బాలాజీ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక అమ్మఒడి వృద్ధాశ్రమంలో వృద్ధులకు నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఐక్యరాజ్య సమితి అవార్డు గ్రహీత బిసాటి భరత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవర్చుకుని తమవంతుగా సమాజానికి సేవలు అందించాలన్నారు. అలాగే వృద్ధులకు రోజూ జీవితంలో తీసుకోవాల్సిన ఆరోగ్య పరమైన లక్షణాలను వివరించారు. మానసిక వైద్య నిపుణులు డాక్టర్ గరుగు బాలాజీ వృద్ధులకు మానసిక, ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పిస్తూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ రోజూ ఒత్తిడికి గురి కాకుండా యోగా ధ్యానం వంటివి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్‌కుమార్, డాక్టర్ రవి తేజ, ప్రగతి పథం సంస్థ అధ్యక్షులు జయ మారుతి, సభ్యులు శేషాద్రి, తుకారాం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు వితరణ

బెలుగుప్ప : మండల పరిధిలోని కోనంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు, గ్రంథాలయానికి రూ.25వేల పుస్తకాలు, బీరువా, పెన్నులు పెన్సిళ్లు, బ్యాగులు, బ్రెష్‌లు వితరణ చేశారు. ఈ సందర్భంగా వితరణ చేసిన శ్రీనివాస్‌రెడ్డి భార్య ప్రమీళమ్మ మాట్లాడుతూ పేద విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుధామణి, పాఠశాల కమిటీ ఛైర్మన్ తలారి ఎర్రిస్వామి, ఉపాధ్యాయులు సూర్యనారాయణ, నాగార్జునరెడ్డి, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు

పంటల బీమా కోసం సచివాలయం ముట్టడి

ప్రజాశక్తి-ఉరవకొండ


సచివాలయ అధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న రైతులు

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పంటల బీమా పంపిణీలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని, నష్టపోయిన రైతులందరికీ పంటల బీమా వర్తింపజేయాలని సర్పంచి జనార్ధన్‌నాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం విడపనకల్ మండల పరిధిలోని వేల్పుమడుగు సచివాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పంటల బీమా కేవలం పత్తి, చీనీ పంటలకు మాత్రమే ఇవ్వడంతో ఇతర పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రెండు సంవత్సరాలుగా అతివృష్టి, అనావృష్టి వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతు ప్రభుత్వమని గొప్పలు చెబుతున్న నాయకులు కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమైందన్నారు. లక్షలాది రూపాయలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి సాగుచేసిన పంటలకు సరైన దిగుబడి లేక రైతు కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. అనంతరం సచివాలయ సిబ్బందికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, రైతులు అశోక్, కావేటి.చౌదరి, లోకనాథ్, కృష్ణమూర్తి, మురళి, నాగేంద్ర, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల తోడ్పాటు అవసరం

జెఎన్‌టియు ఉపకులపతి రంగజనార్ధన

ప్రజాశక్తి-అనంతపురం


కార్యక్రమంలో మాట్లాడుతున్న జెఎన్‌టియు విసి రంగజనార్ధన

పూర్వ విద్యార్థులు తోడ్పాటుతోనే అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల యూనివర్సిటీ మరింత అభివృద్ధి సాధ్యమని ఉపకులపతి రంగజనార్ధన కోరారు. శుక్రవారం స్థానిక జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో పూర్వ విద్యార్థులు కలియక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సూచనలు, సలహాలను తప్పకుండా పాటిస్తామన్నారు. ఈ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు గొప్ప గొప్ప పదవులలో ఉన్నారన్నారు. ఇప్పుడు చదువుతున్న విద్యార్థులకు మీ అనుభవాలు, పలు సూచనలు ఇవ్వాలన్నారు. కొంతమంది పూర్వ విద్యార్థులు కళాశాలకు ఎంతో తోడ్పాడుటును అందిస్తున్నారన్నారు. అలాగే ప్రతి సంవత్సరం అల్యూమిని మీట్ ను నిర్వహిస్తామని తెలిపారు. కళాశాలలోని ప్రతి విభాగంలో సెంటర్స్ అఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేస్తామన్నారు. గౌరవ అతిథి కర్ణాటక బెల్గం విఐటియు మాజీ ఉపకులపతి, జెఎన్‌టియు కళాశాల పూర్వ విద్యార్థి కె.భాలవీరారెడ్డి మాట్లాడుతూ ఈ కళాశాల వల్లే తాను ఎంతో గొప్ప స్థాయికి ఎదిగామన్నారు. ఈ కళాశాలకు ప్రతి పూర్వ విద్యార్థి తోడ్పాటును అందించి కళాశాలను ఉన్నత స్థాయికి తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌వి.సత్యనారాయణ, రెక్టార్ ఎం.విజయకుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వి.సత్యనారాయణ, యూనివర్సిటీ డైరెక్టర్లు పి.సుజాత, మాజీ ఆచార్యులు డి.సాయి బాబారెడ్డి, మాజీ ఆచార్యులు వి.శంకర్, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక రంగంలో దూసుకెళ్తున్న భారత్

రైల్వే సీనియర్ డిఎంఇ రంగాచార్యులు

ప్రజాశక్తి-గుత్తి

సాంకేతిక రంగంలో భారతదేశం దూసుకెళ్తోందని గుంతకల్ రైల్వే డివిజన్ సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజినీర్ రంగాచార్యులు తెలిపారు. శుక్రవారం గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఐడియా క్లబ్ ఆధ్వర్యంలో 'హ్యాక్ ఏ బైట్' అనే పేరుతో జాతీయ స్థాయి హ్యాకథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యాకథాన్ లాంటి కార్యక్రమాలు దేశాభివృద్ధికి దోహదపడతాయన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ హ్యాకథాన్ అనేది ఒక సామాజిక కోడింగ్ వేదిక అని కంప్యూటర్ ప్రోగ్రామర్లు ఇతరత్రా ఔత్సాహికులను ఒకచోట చేర్చి కొత్త సాఫ్ట్‌వేర్ మెరుగు పరిచేందుకు ఉపయోగిస్తారని తెలిపారు. ఈ జాతీయ స్థాయి హ్యాకథాన్‌లో ఐఒటి, వెబ్ అప్లికేషన్ డెవలప్ చేసే అంశంపై నిర్వహించామన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ శ్రీవాణి, ఎండి గజ్జల రఘునాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సురయ, కార్యక్రమ నిర్వాహకులు కన్నప్పన్, అనంతగుప్త, దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న రైల్వే సీనియర్ డిఎంఇ రంగాచార్యులు

వీధిదీపాలు ఏర్పాటు

ఉరవకొండ : ఉరవకొండ మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో సర్పంచి కురాకుల సునీత, ఎంపిటిసి ఈశ్వర్‌బాబు ఆధ్వర్యంలో శుక్రవారం వీధిదీపాలు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా గ్రామంలోని బీసీ కాలనీలో వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్ చిదంబరంనాయుడు, జెఎల్ఎం వెంకటేశులు, వైసిపి నాయకులు రమేష్, ఓబులేసు, హనుమప్ప, తదితరులు పాల్గొన్నారు

'గోనుగుంట్ల' నివాసం వద్ద జనసందడి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్


ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ 56వ జన్మదిన వేడుకలు ఉప్పొంగిన జనాభిమానం మధ్య ఘనంగా జరిగాయి. తమ అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసేందుకు వాడ వాడల నుంచి అభిమానులు తరలివచ్చారు. గోనుగుంట్ల నివాస ప్రాంతం తరలివచ్చిన అభిమానులతో పండుగ వాతావరణం నెలకొంది. విద్యుత్ నగర్ లోని గోనుగుంట్ల సూర్యనారాయణ నివాసంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఉదయం నుంచే జనం బారులు తీరడంతో కిటకిటలాడిపోయింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి పార్టీలకతీతంగా జనహిత నేతకు బర్త్ డే గ్రీటింగ్స్ తెలిపేందుకు పెద్ద ఎత్తున వాహనాలలో తరలి వచ్చారు. వచ్చే ఏడాది జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే హోదాలో జరుపుకోవాలని ప్రతి ఒక్కరు ఆకాంక్షించారు. తమ ఆకాంక్షను గోనుగుంట్ల సూర్యనారాయణకు తెలియజేశారు. అందుకు ఆయన వారికి కతజ్ఞతలు తెలిపారు. 56వ జన్మదిన కావడంతో 56 కేజీల బర్త్ డే కేకలను కూడా అభిమానులు తీసుకువచ్చారు. ఆయనతో కేక్ కట్ చేయించి అభిమానం చాటుకున్నారు.


గోనుగుంట సూరీని సన్మానిస్తున్న కార్యకర్తలు, అభిమానులు

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నార్పల : మండల పరిధిలోని నరసాపురం గ్రామ సమీపంలో హెచ్ఎల్‌సి కెనాల్ మలుపు వద్ద శుక్రవారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. గూగూడు వైపు నుంచి రాళ్లు వేసుకుని వస్తున్న ట్రాక్టర్, నార్పల నుంచి ద్విచక్ర వాహనంలో స్వగ్రామం రంగాపురానికి వస్తున్న చంద్రశేఖర్‌నాయుడును ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు ప్రాథమిక చికిత్స కోసం నార్పల ప్రాథమిక వైద్యశాలకు తరలించారు. పరిస్థితి తీవ్రంగా ఉండడంతో 108 ద్వారా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి సవేరా ఆసుపత్రికి తరలించారు. చంద్రశేఖర్‌నాయుడు పరిస్థితి ఆందోళనకరంగానే ఉన్నట్లు బంధువులు తెలిపారు. కాగా ఈ రోడ్డులో మట్టి తోలే ట్రాక్టర్లు, ఇసుకతోలే టిప్పర్లు అతివేగంగా వస్తుండడంతో మలుపుల వద్ద ప్రమాదాలు సర్వసాధారణమైపోయాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అతివేగంగా వెళ్లే ట్రాక్టర్లు, టిప్పర్లను నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నినాదాలు చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

మందకృష్ణకు పెద్దిరెడ్డి క్షమాపణ చెప్పాలి

శింగనమల : మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఓబులేసు మాట్లాడుతూ మందవృష్ణ మాదిగ తెలంగాణ నాయకుడు ఆంధ్రాలోకి ఎలా వస్తాడని దుర్భాషలాడటం బాధాకరమన్నారు. వెంటనే పెద్దిరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు నార్పల పుల్లప్ప, బండారు కదిరప్ప, బుక్కరాయసముద్రం బండారు శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్లకు మరమ్మతులు



కరెంట్‌లైన్ కింద ఉన్న చెట్లను తొలగిస్తున్న దృశ్యం

ఉరవకొండ : తెగిపోయిన విద్యుత్ లైన్లకు వెలుగొండ, బుదగవి గ్రామాల సర్పంచులు వీరాంజనేయులు, ధనుంజయ శుక్రవారం మరమ్మతులు చేపట్టారు. గత నాలుగు రోజులు నుంచి విద్యుత్ సరఫరా లేకపోవడంతో వెలిగొండ, బూదగవి గ్రామాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమస్యను గుర్తించిన ఆయా గ్రామాల సర్పంచులు విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి బూదగవి గ్రామ సమీపంలో చెరువు దగ్గర త్రీఫేస్ విద్యుత్ లైన్ కంప చెట్ల నడుమ పడిపోయిన విద్యుత్ తీగలకు మరమ్మతులు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నాగప్పతో పాటు రైతులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం అందజేత

తాడిపత్రి రూరల్ : రూరల్ పరిధిలోని గన్నెవారిపల్లి -1 సచివాలయ పరిధిలో మృతిచెందిన బూసా బాల ఓబులేసు అంత్యక్రియలకు తక్షణ సాయం కింద వైఎస్ఆర్ బీమా పథకం కింద రూ.10 వేల నగదును సచివాలయ సిబ్బందితో కలిసి ఎంపీటీసీ రవికుమార్ కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. బాల ఓబులేసు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సచివాలయ అధికారులు, నాయకులు తక్షణ సాయం కింద రూ.10వేలను కుటుంబ సభ్యులకు అందించారు.



ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

రైతు సంక్షేమానికి పెద్దపీట

'జగనన్న సురక్ష'లో నాయకులు



అనంతపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

సిఎం జగన్ నాయకత్వంలో వైసిపి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని శ్రీనగర్, శ్రీనివాస్‌నగర్, అంబేద్కర్ నగర్‌లలో 'జగనన్న సురక్ష' క్యాంపులు నిర్వహించారు. ఇందులో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలకు సంబంధించి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక నాలుగేళ్లుగా సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ముందుకెళ్తున్నామన్నారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి, ఇప్పుడు జగన్ రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. 2022 ఖరీఫ్‌కు సంబంధించి వివిధ పంటల బీమా కింద జిల్లాకు రూ.211.80 కోట్లు మంజూరైనట్లు వివరించారు. రాజకీయంగా తామూ ఉన్నామని చెప్పుకోవడానికి మాత్రమే టిడిపి నాయకులు తాపత్రయం పడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమాల్లో మేయర్ మహమ్మద్ వసీం, కమిషనర్ రమణారెడ్డి, సెక్రటరీ సంగం శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, కార్పొరేటర్లు జయలలిత, లాలూ, లీలావతి, లావణ్య, కొండ్రెడ్డి రాధా, అనిల్‌కుమార్‌రెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు సైపుల్లా బేగ్, నరేంద్రనాథ్‌రెడ్డి, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు సాకే కుళ్లాయిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : మండల కేంద్రంలోని నార్పల-4తోపాటు కేశేపల్లి గ్రామ సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒఆర్‌డి లక్ష్మీనరసింహా మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, వీఆర్వోలు సుకన్య, నాగరాజు వెల్ఫేర్ అసిస్టెంట్లు ఉషారాణి, రాజశేఖర్, సచివాలయ సిబ్బంది సాయి శారద, లక్ష్మీనారాయణ, జయమ్మ, వినయ్, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన పాలన అందిచేందుకే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని విడపనకల్లు ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి, జెడ్పిటిసి హనుమంతు, తహశీల్దార్ ఈరమ్మ తెలిపారు. శుక్రవారం విడపనకల్ మండలం గడేకల్ గ్రామ సచివాలయం-1లో సర్పంచి సుశీలా ఉమాశంకర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరం మేరకు వారు కోరే 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ బసన్న, జెసిఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, ఇఒఆర్‌డి సత్యాబాబు, ఎంపిటిసి ఓబులేష్, ఉపసర్పంచి తిమ్మాపురం రాముడు, పంచాయతీ సెక్రటరీ సోమయ్య, ఆర్.కొట్టాల సర్పంచి జయసింహా, వైసిపి నాయకులు కరణం భీమిరెడ్డి, అంపయ్య, ప్రసాద్, చిన్న తిమ్మన్న, జయరాముడు, ఉమాశంకర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే సిఎం జగన్ లక్ష్యమని పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలో గుద్దేకుంట గ్రామంలో సర్పంచి రత్నమ్మ, కాలవపల్లిలో సర్పంచి పెద్దన్న అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో ఏ ఎన్నడూ లేనివిధంగా వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకే చేరుస్తున్నామన్నారు. ప్రస్తుతం చేపట్టిన సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా ప్రజల వద్దకే వెళ్లి అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రామచంద్ర, డిప్యూటీ తహశీల్దార్ వీరాసాబ్, హౌసింగ్ ఎఇ శివారెడ్డి సురేఖ, నాయకులు దుద్దేకుంట రామాంజనేయులు, హనుమంతరాయుడు, దేవనాథ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటేశులు, కాలవపల్లి మల్లారెడ్డి, సుధాకర్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : సిఎం జగన్ ప్రవేశపెట్టిన 'జగనన్న సురక్ష' ప్రజలకు రక్ష అని ఎంపిపి తోట అమర్నాథ్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కదిరికుంట్లపల్లి గ్రామ సచివాలయంలో శుక్రవారం సర్పంచి రజనీష్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపిపి మాట్లాడుతూ 'జగనన్న సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు మాట్లాడుతూ పిఎం కిసాన్, రైతుభరోసా, ఇతర సంక్షేమ పథకాలకు అడ్డంకిగా ఉన్న ఈకెవైసి, ఆధార్ అప్‌డేట్ సేవలు ఉచితం గా పొందవచ్చన్నారు. ఎంపిడిఒ అంజనప్ప మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను వాలం టీర్లు, సచివాలయ ఉద్యోగుల వద్దకు వెళ్లి తీసుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో చలమకుంట్లపల్లి సర్పంచి నారపరెడ్డి, మండల పరిపాలన అధికారి వెంకటనారాయణ, సచివాల య ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



ఉరవకొండ మండలం విడపనకల్లులో లబ్దిదారుడికి సర్టిఫికెట్ అందజేస్తున్న దృశ్యం

బత్తలపల్లి : ప్రజల వద్దకే వచ్చి పారదర్శకంగా సేవలందించడమే 'జగనన్న సురక్ష' ముఖ్య ఉద్దేశం అని అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. మండల పరిధిలోని సంజీవపురం గ్రామ సచివాలయంలో సర్పంచి కమతం వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో డిఎల్‌డిఒ శివారెడ్డి, తహశీల్దార్ యుగేశ్వరిదేవి, ఎంపిడిఒ సౌజన్యకుమారి, ఎంపిపి బగ్గిరి త్రివేణిరెడ్డి, జడ్పిటిసి కోటి సుధ లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఈఒఆర్‌డి దివాకర్, సిఎస్‌డిటి శారద, వైసిపి నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, గుర్రం వనజ, కమతం ఈశ్వరయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండల పరిధిలోని జొన్నల కొత్తపల్లి, మర్తాడు గ్రామాల్లో నిర్వహించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో లబ్ధిదారులకు వివిధ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ నాగేంద్ర, ఈఓఆర్‌డి ఖాదర్‌బాషా, జడ్పిటిసి తిరుమల సేవా నాయక్, మల్లగుండ్ల భాస్కర్, యోగానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

కొత్తచెరువు : 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ శివరంగప్రసాద్ సూచించారు. మండల పరిధిలోని మైలుసముద్రం, కేసాపురం, నారేపల్లి గ్రామ పంచా యతీల్లో నిర్వహించిన జగనన్న సురక్ష సభల్లో లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ రామాంజనేయరెడ్డి, ఎంపిడిఒ సిద్ధారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ స్వాతి, ఎఒ నటరాజు, మండల కన్వీనర్ జగన్మోహన్‌రెడ్డి, సర్పంచులు ఇందిరమ్మ, నరేందర్‌రెడ్డి, ప్రకాష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

ఫయాజ్ ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం

తాడిపత్రి : ఫయాజ్ బాషా ట్రస్ట్ ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణానికి చెందిన కరీముల్లాకు రూ.10వేల ఆర్థికసాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ అధ్యక్షులు ఫయాజ్ బాషా మాట్లాడుతూ కరీముల్లా తల్లి అనారోగ్యంతో మరణించటం పట్ల వారి పేదరికాన్ని దృష్టిలో ఉంచుకుని తోడుగా తమ వంతు ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు.

ఘనంగా దండోరా ఆవిర్భావ దినోత్సవం

పెద్దపప్పూరు : దండోరా ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండు వద్ద దండోరా జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా దండోరా నాయకులు మాట్లాడుతూ 1994 జులై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో 20 మంది యువకులతో దండోరా ప్రారంభమైందన్నారు. ఇప్పుడు అన్ని రాష్ట్రాల్లో దండోరా వ్యాపించిందన్నారు. 29 సంవత్సరాలు దండోరా ఉద్యమంలో ఎన్నో సాధించినట్లు వివరించారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పథకం, వృద్ధులు, వితంతులు, వికలాంగుల పింఛన్లు వంటి సమస్యలను పరిష్కరించిన ఘనత మందకృష్ణ మాదిగకు చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు పెద్దిరాజు, సీనియర్ నాయకులు టి.ఆదినారాయణ, చింతా పురుషోత్తం, చేనేత కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు సిబి.రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ బాలుర హాస్టల్‌లో వైఎస్ఆర్‌కు నివాళి

ప్రజాశక్తి-అనంతపురం

దివంగత మహా నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని వైసిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి కేక్ కోసి పంచిపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి సహకారంతో నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి విభాగం నేతలు మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆశయ సాధనకు సిఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు హయాంలో విద్యను వ్యాపారంగా మార్చితే వైఎస్ జగన్ సీఎం అయ్యాక విద్యారంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. పేదలు విద్యకు దూరంగా కాకూడదన్న లక్ష్యంతో అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన పథకాలతో పాటు పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పథకం కింద రుచికరమైన ఆహారం అందిస్తున్నారని తెలిపారు. మనబడి నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలు మారుస్తున్నారన్నారు. స్కూళ్లు తెరిచే సమయానికే విద్యాకానుక అందిస్తున్న పరిస్థితి నేడు ఉందన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మతి హనుమంతురెడ్డి, నగర అధ్యక్షుడు మారుతీప్రకాష్, నాయకులు నవీన్, విజయ్, ఆసీఫ్, కైలాస్, నవాజ్, కార్తీక్, వసీం, చరణ్, ఆకాష్, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులతో కేక్ కోయిస్తున్న వైఎస్ఆర్ విద్యార్థి సంఘం నాయకులు